LVPEI
So that all may see
L V Prasad Eye Institute

Standard Chartered

ప్రెస్ రిలీజ్

# మెరుగైన కంటి సంరక్షణను అందించేందుకు స్టాండర్డ్ చార్టర్డ్‌తో భాగస్వామ్యం వహించిన ఎల్ వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్

## అకాడమీ ఫర్ ఐ కేర్ ఎడ్యుకేషన్ మరియు ఫ్యూచరిస్టిక్ విజన్ సెంటర్ల ప్రారంభం

**హైదరాబాద్, 3 అక్టోబర్ 2019 :** ఎల్ వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ రోగులకు మరింత మెరుగైన కంటి సంరక్షణను అందించేందుకు గాను స్టాండర్డ్ చార్టర్డ్‌తో భాగస్వామ్యం ద్వారా **'స్టాండర్డ్ చార్టర్డ్ –ఎల్‌విపిఇఐ ప్రోగ్రామ్ ఫర్ ఐ కేర్ ఎడ్యుకేషన్'** మరియు **'టెక్నాలజీ– ఎనేబుల్డ్ ప్రైమరీ ఐ కేర్ సర్వీసెస్'** అనే పేర్లతో రెండు నూతన కార్యక్రమాలను ప్రారంభించింది.

సాంకేతిక పరిజ్ఞానం నూతన పోకడలతో మరియు కంటి సంరక్షణలో మారుతున్న పరిస్థితులతో సాంకేతిక పరిజ్ఞానాన్ని గరిష్టంగా ఉపయోగించుకుంటూ ప్రాథమిక కంటి సంరక్షణ సేవలను పెద్ద ఎత్తున విస్తృతం చేయవలసిన అవసరం ఉన్నది. ఈ అవసరం సాంకేతికతతో శక్తివంతమైన "ప్రైమరీ ఐ కేర్ విజన్ సెంటర్" లేదా "ఫ్యూచరిస్టిక్ విజన్ సెంటర్" అనే నమూనాకు దారితీసింది. ఈ నమూనా ప్రస్తుత విజన్ కేంద్రాల పరిధిని మరింత విస్తరిస్తుంది, ఇది ఎల్‌విపిఇఐలో అభివృద్ధి చేసినటువంటి ఎల్‌విపిఇఐ ఆవిష్కరణ, ప్రస్తుతం ప్రాథమిక కంటి సంరక్షణలో భాగంగా ఉన్నటువంటి అన్నిరకాల కంటి సమస్యల పరిస్థితులను గుర్తించడానికి ఉద్దేశించినది. ఫ్యూచరిస్టిక్ విజన్ సెంటర్లు అనేవి ప్రాథమిక స్థాయిలో ప్రస్తుతం అందిస్తున్నటువంటి కంటి సంరక్షణ విధానంలో ఒక సమూలమైన మార్పును తీసుకురానున్నాయి.

విజన్ సెంటర్ నమూనా అనే ఆలోచనతో ఒక వినూత్న కంటి సంరక్షణ సేవలను అందించే నమూనాను దాదాపు 25 సంవత్సరాల క్రితమే ఎల్ వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ప్రవేశపెట్టింది. కామన్ బ్లైండింగ్ కండిషన్లు, రిఫ్రాక్టివ్ లోపాలు సరిదిద్దడం మరియు సంక్లిష్ట కేసులను తదుపరి స్థాయికి తగిన విధంగా సూచించడం వంటి ప్రాథమిక కంటి సంరక్షణను అందించడం విజన్ సెంటర్ యొక్క ప్రాథమిక లక్ష్యం. ఎల్‌విపిఇఐ విజన్ సెంటర్ నెట్‌వర్క్ అనేది ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా మరియు కర్ణాటకలతో కూడిన నాలుగు రాష్ట్రాలలో 180 ప్రాథమిక కేంద్రాలను కలిగివున్నది.

ఫ్యూచరిస్టిక్ విజన్ సెంటర్ నమూనాపై ప్రతిపాదనను స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్ ఆమోదించింది మరియు తన భాగస్వామ్యంతో 2019 నుండి 2023 మధ్య కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా మరియు కర్ణాటక వ్యాప్తంగా 58 ఫ్యూచరిస్టిక్ విజన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సంకల్పించింది. మొత్తం 58 ఫ్యూచరిస్టిక్ విజన్ సెంటర్లలో మొదటిది 2019 అక్టోబర్‌లో తన కార్యకలాపాలను ప్రారంభిస్తున్నది. ఫ్యూచరిస్టిక్ విజన్ సెంటర్లను ఒకసారి స్థాపించిన తరువాత వాటి ద్వారా సంవత్సరానికి 0.5 మిలియన్ల మంది ప్రయోజనం పొందుతారని ఒక అంచనా.

**ఎల్ వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్, వ్యవస్థాపకుడు మరియు చైర్మన్, డా॥ గుళ్లపల్లి ఎన్ రావు** మాట్లాడుతూ, "సాంకేతికతతో శక్తివంతమైన ప్రతి విజన్ సెంటర్ ద్వారా సంవత్సరానికి 5000 మంది రోగులను పరీక్షించవచ్చని ఒక అంచనా. మరీ ముఖ్యంగా ఇందులో ప్రస్తుతం తదుపరి సిఫార్సుకు సూచిస్తున్న వారిలో 20 శాతం మందిని  తదుపరి సిఫార్సుకు సూచించాల్సిన అవసరం రాదు. ఎందుకంటే ఈ విజన్ సెంటర్లలోనే మెరుగైన సేవలు అందుబాటులో ఉంటాయి. ప్రాథమిక స్థాయిలో కంటి సంరక్షణ సేవలు అందించడాన్ని వేగవంతం చేయడమే కాకుండా రోగులకు మరియు సమాజానికి పరోక్ష ఖర్చులో గణనీయమైన స్థాయిలో ఆదాను చేస్తుందని భావిస్తున్నారు."

భాగస్వామ్యం ద్వారా ప్రారంభించబడిన మరో కార్యక్రమం ఏమిటంటే, భారతదేశంలో దృష్టి లోపం సమస్యను పరిష్కరించడానికి అధిక నాణ్యతతో భారతదేశవ్యాప్తంగా కంటి సంరక్షణ విద్యా ప్రణాళికను అభివృద్ధి చేయాలనే ఎల్‌విపిఇఐ లక్ష్యానికి సంబంధించినది.  ఈ ప్రాజెక్టు అత్యంత నాణ్యత గల కంటి సంరక్షణ విద్యకు ఒక వినూత్న మరియు ప్రతిరూప నమూనాను సృష్టిస్తుంది. మూడేళ్ల ఈ ప్రాజెక్టుతో అందించే వివిధ శిక్షణా కార్యక్రమాల ద్వారా సుమారు 20,000 మంది కంటి సంరక్షణ నిపుణులు ప్రయోజనం పొందుతారు. దీనివలన సమాజంలోని యువత మరియు నిరుపేద వర్గాలకు ఉపాధి దొరుకుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 3.6 మిలియన్ల మందికి నాణ్యమైన కంటి ఆరోగ్య సేవలు అందుతాయి.

ప్రపంచవ్యాప్తంగా దృష్టి లోపం అనేది 253 మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తున్నటువంటి ఒక  ప్రజారోగ్య సమస్య. అంధత్వం మరియు తీవ్రమైన దృష్టి లోపంతో బాధపడుతున్న వారిలో తొంబై శాతం మంది ఆరోగ్య సంరక్షణ వనరులు మరియు మౌలిక సదుపాయాలు పరిమితంగా లేదా కొరతగా ఉన్నటువంటి ప్రపంచంలోని అభివృద్ధి చెందుతున్న దేశాలలో నివశిస్తున్నవారే.  తక్కువ ఖర్చుతో అందుబాటులో లేకపోవడం అనే సమస్యను క్రమబద్ధమైన మరియు దీర్ఘకాలిక ప్రయత్నాలతో అధిగమించవచ్చు ఫలితంగా సాంకేతిక నైపుణ్యాలు

మరియు విభిన్న వర్గాలకు చెందిన వారికి సానుభూతితో అందించాలనే కంటి సంరక్షకులకు అత్యంత నాణ్యమైన సౌకర్యాలు విస్తృతంగా అందుబాటులోకి వస్తాయి.

కంటి సంరక్షణ సేవలను అందించడంలో ఎల్ వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ (ఎల్‌విపిఇఐ) పిరమిడ్‌ల నమూనాకు అనుగుణంగా, సంస్థ తన పరిధిలోని విద్యా కార్యక్రమాల ద్వారా కంటి సంరక్షణ నిపుణుల ఒక బలమైన వర్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి పెడుతుంది. ఎల్‌విపిఇఐ ఇప్పటివరకు భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా 20,000 మంది కంటి ఆరోగ్య సంరక్షణ ఔత్సాహికులకు శిక్షణను ఇవ్వగలిగింది. అంధత్వం మరియు దృష్టిలోపం సమస్య విస్తృతిని పరిష్కరించడానికి సంస్థ యొక్క ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లను సరిదిద్దడం, విస్తరించడం మరియు పెంచడం అవసరం.

**స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకు, ఇండియా హెడ్ ఆఫ్ సస్టైనబిలిటీ, కరుణ భాటియా,** విద్యకు సంబంధించి భాగస్వామ్య లక్ష్యాలపై మాట్లాడుతూ, "నివారించదగ్గ అంధత్వాన్ని తొలగించడంలో బాగా శిక్షణ పొందినటువంటి కంటి సంరక్షణ సిబ్బంది కొరత అనేది ఒక ప్రధాన అవరోధంగా ఉన్నది. భారతదేశంలో అంధత్వాన్ని మరియు దృష్టి లోప సమస్యలను ఎదుర్కునేందుకు అత్యంత నాణ్యమైన కంటి సంరక్షణ నిపుణులను తయారు చేయడంలో **"స్టాండర్డ్ చార్టర్డ్ – ఎల్‌విపిఇఐ ప్రోగ్రామ్ ఫర్ ఐ కేర్ ఎడ్యుకేషన్"**తో ఒక కార్యక్రమాన్ని నిర్మించాలని భావిస్తున్నది.

స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్ (ఎస్‌సిబి)తో ఎల్‌విపిఇఐ భాగస్వామ్యం ఈ సంవత్సరం మొదట్లో ప్రారంభమైంది మరియు ప్రాజెక్ట్ యొక్క వ్యవధి మూడు సంవత్సరాలు (2019 నుండి 2022 వరకు). ప్రస్తుతం ఉన్న ఆప్తాల్మిక్ బోధకులు (ఈ ప్రాజెక్ట్ కోసమే అంకితమైన వారు) యొక్క సహాయంతో, ఎల్‌విపిఇఐ ఇప్పటికే ఉన్న అన్ని శిక్షణా కార్యక్రమాలను పునరుద్దరించడం మరియు కొత్త శిక్షణా కార్యక్రమాలతో అన్ని స్థాయిల్లోని కంటి సంరక్షణ నిపుణులకు శిక్షణను ఇవ్వడానికి సామర్థ్యం పెంపొందించుకోవడానికి మరియు నిరంతర వైద్య మరియు వైద్యేతర విద్యను బలోపేతం చేయడానికి హైదరాబాద్‌లో వనరుల కేంద్రాన్ని ఏర్పాటు చేసింది.

సుస్థిరమైన వ్యూహంలో భాగంగా, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్ 22 రాష్ట్రాల్లో 125 విజన్ సెంటర్ల ద్వారా 14 మిలియన్ల మందికి తక్కువ ఖర్చుతో కంటి సంరక్షణ సేవలను అందించింది, 17,000 కమ్యూనిటీ హెల్త్‌కేర్ వర్కర్స్‌కు శిక్షణ ఇచ్చింది, 3.7 మిలియన్ల మందికి కంటి శుక్లాల శస్త్రచికిత్సలను, 1.9 మిలియన్ల మందికి రిఫ్రాక్టివ్ శస్త్రచికిత్సను మరియు ఇతర దృష్టి పునరుద్దరణ శస్త్రచికిత్సలను అందించింది.

**స్టాండర్డ్ చార్టర్డ్ గురించి :**

స్టాండర్డ్ చార్టర్డ్ ఒక ప్రముఖ అంతర్జాతీయ బ్యాంకింగ్ గ్రూప్, ప్రపంచంలోని 60 అత్యంత డైనమిక్ మార్కెట్లలో తన ఉనికిని కలిగివుంది మరియు మరో 85 మార్కెట్లలో ఖాతాదారులకు సేవలందిస్తున్నది. తమ వాణిజ్యం మరియు శ్రేయస్సును ప్రత్యేక వైవిధ్యంతో అందించడమే గ్రూప్ యొక్క ప్రదానోద్దేశ్యం, మరియు వారి వారసత్వం మరియు విలువల ద్వారా మంచిని అందించడమే బ్రాండ్ వాగ్దానం.
స్టాండర్డ్ చార్టర్డ్ పిఎల్‌సి లండన్ మరియు హాంకాంగ్ స్టాక్ ఏక్స్ఛేంజ్‌లతో పాటు భారతదేశంలోని బాంబే మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో లిస్టింగ్ చేయబడింది.
మరిన్ని స్టోరీలు మరియు నిపుణుల అభిప్రాయాల కోసం దయచేసి sc.com వద్ద సందర్శించండి. ట్విట్టర్, లింక్‌డ్ఇన్ మరియు ఫేస్‌బుక్‌లలో స్టాండర్డ్ చార్టర్డ్‌ను అనుసరించండి.

**స్టాండర్డ్ చార్టర్డ్, ఇండియా గురించి :**

స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్ 43 నగరాల్లో 100 శాఖలతో భారతదేశపు అతిపెద్ద అంతర్జాతీయ బ్యాంకు, మరియు 1958 నుండి దేశంలో పనిచేస్తున్నది. దీని కీలక వ్యాపార విభాగాలు కార్పొరేట్ & ఇనిస్టిట్యూషనల్ బ్యాంకింగ్ , కమర్షియల్ మరియు ప్రయివేట్ బ్యాంకింగ్‌లతో పాటు రిటైల్ బ్యాంకింగ్‌లు.
మరింత సమాచారం కోసం : https://www.sc.com/in/ ని సందర్శించండి

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్‌విపిఇఐ) 1987 హైదరాబాద్‌లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పథమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్‌విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇనిస్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చి ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణలో ప్రపంచ ఆరోగ్య సంస్థ కేంద్రం మరియు డబల్యూ హెచ్ ఓ మరియు అంధత్వ నివారణ అంతర్జాతీయ ఏజెన్సీలచే సమిష్టిగా నివారించగల అంధత్వ నిర్మూలనకు ప్రపంచ వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమం 'విజన్ 2020' కి ప్రపంచ వనరుల కేంద్రం. తన కార్య నిర్వాహణకై ఎల్‌విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – అవి వైద్య సేవలు; విద్య; పరిశోధన; పునారావాసం మరియు దృష్టి అభివృద్ధి సేవలు; నేత్రనిధి; అనుకూల వాదన మరియు విధాన ప్రణాళిక, సామర్థ్య నిర్మాణం, ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి.
ఎల్ వి ప్రసాద్ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్‌లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భువనేశ్వర్, విశాఖపట్టణం మరియు విజయవాడలలో 3 తృతీయ శ్రేణి కేంద్రాలు ; 19 ద్వితీయ శ్రేణి కేంద్రాలు మరియు 179 ప్రాథమిక దృష్టి కేంద్రాలున్నాయి. వివరాలకు www.lvpei.org ను చూడండి.